పేదలందరికీ సంక్షేమ పథకాలు

- గ్రామ సభల్లో ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి
- పాల్గొన్న ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి బయ్యని మనోహర్‌రెడ్డి

పరిగిలోని 8వ వార్డులో గ్రామసభలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, జనవరి 22: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిం చేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి తెలి పారు. బుధవారం పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్‌కార్డులు అర్హులకు అందిస్తామని అన్నారు. రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా జిల్లాలో లక్షా 9వేల మంది రైతులకు రూ. 850కోట్లు రుణమాఫీ చేసినట్లు గుర్తు చేశారు. రంగారెడ్డి రీజియన్‌లో మహా లక్ష్మీ పథకంలో భాగంగా 2కోట్ల 70లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇంది రమ్మ ఇళ్లు ప్రభుత్వం నిరుపేదలకు అందించనుందని తెలిపారు. పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పరిగి పట్టణం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపడతామని, తద్వారా లారీలు, ఇతర భారీ వాహనాలు పట్టణం లోకి రాకుండా ఔటర్ రింగ్ రోడ్డుపై వెళ్తాయని అన్నారు. హెచ్‌ఎండీఏ పరిధిని రాకంచర్ల వరకు విస్తరించనున్నట్లు, తద్వారా ప్రణాళి కాబద్ధమైన అభివృద్ధి జరు గుతుందన్నారు. పరిగి మున్సిపాలిటీలో ఆరు గ్రామాల విలీనంతో 22 వార్డులు ఏర్పాటు అవుతాయని చెప్పారు. పాలమూర్-రంగారెడ్డి ఎత్తిపోతలలో భాగంగా లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసుచంద్ర, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, అధికారులు పాల్గొన్నారు. పరిగి నియో జకవర్గంలోని పరిగి, దోమ, పూడూరు, కులకచర్ల, చౌడాపూర్ మండలాల్లోని పలు గ్రామాలలో బుధవారం గ్రామసభలు నిర్వహించి అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాల ప్రత్యే కాధి కారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

కొడంగల్: దుద్యాల మండలంలోని గౌరారం గ్రామసభలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

తాండూరు నియోజకవర్గంలో..

తాండూరు, జనవరి 22: అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తామని ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాండూరు నియోజ కవర్గంలోని తాండూరు పట్ట ణం, తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండల పరిధిలోని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారి వివరాలు వెల్లడించారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నియోజకవర్గంలోని ఖాంజాపూర్, కరణ్‌కోట్, జిన్‌గూర్తి, ఉదండాపూర్, గుండ్లమడుగుతాండాలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి కరణ్‌కోట్‌లో జరిగిన గ్రామ సభలో పాల్గొన్నారు. కార్య క్రమంలో సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, నేతలు, అధికారులు పాల్గొన్నారు.

కొడంగల్ నియోజకర్గంలో..

కొడంగల్, జనవరి 22: నియోజకవర్గ పరిధిలోని కొడంగల్ మున్సి పాలిటీ, కొడంగల్ మండలంలోని అంగడిరైచూర్, లక్ష్మిపల్లి, ఇంద నూర్, ఉడిమేశ్వరం గ్రామాలతో పాటు బొంరాస్‌పేట, దుద్యాల మండ లాల్లోని గ్రామల్లో అధికా రులు గ్రామ సభలు నిర్వహించారు. ఇం దులో పథకాలు అందుకుంటున్న వారికే మళ్లీ పథకాలకు మంజూరు కావడం పట్ల ప్రజలు అధికారులను నిలదీ శారు. ప్రజా పాలన కార్యక్ర మంలో అందించిన ధరఖాస్తుల్లో కనీసం సగం మందికి కూడా పథకాల లబ్ధి చేకూరలేదని, అధికారులు ఏవిధంగా సర్వే చేప ట్టారు.. ఎంపిక ఏవిధంగా జరిగిందని ప్రశ్నించారు. దుద్యాల మండలంలోని గౌరారం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జాబి తాలో పేర్లు రాని వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మళ్లీ ధరఖాస్తులు అందించాలని, ఇది నిరంతర ప్రక్రియగా పేర్కొన్నారు. తహసీల్దార్ విజయ్‌కు మార్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో

తాండూరు కరణ్‌కోట్ గ్రామసభలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే బయ్యని మనోహర్‌రెడ్డి

పాల్గొని లబ్ధిదారులకు పలు సూచనలు సలహాలను అందించారు.

వికారాబాద్ నియోజకవర్గంలో..

వికారాబాద్, జనవరి 22 : వికారాబాద్ మండలంలోని బూరాన్‌పల్లి, ధ్యాచా రం, కామారెడ్డిగూడ, పీరంపల్లి, పుల్‌మద్ది, రాళ్లచిట్టంపల్లి గ్రామాలల్లో గ్రామ సభలు నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన వారి వివరాలను ప్రత్యేకాధికారులు విడుదల చేశారు. వికారాబాద్‌తో పాటు మోమిన్‌పేట, మర్పల్లి, బంట్వారం, ధారూరు, నవాబుపేట మండలాల్లో గ్రామ సభలు ప్రత్యేకాధికారులు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో గ్రామ సభలో తెలిపిన పేర్లలో అర్హులైన ఉండి తమ పేరు రాలేదని లబ్ధిదారులు అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీవోలు, ఏవోలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. మర్పల్లి మండలంలోని బిల్కల్ గ్రామం లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో అదనపు కలెక్టర్ ఎం.సుధీర్ ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ అర్హులైన వారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మం డల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, ఎంపీడీవో రాజమల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, ఏపీవో అంజిరెడ్డి, నాయకులు రాములు యాదవ్, సురేశ్ యాదవ్, ఎం సురేశ్, రాచన్న, ప్రభాకర్ పాల్గొన్నారు. ధారూరు మండల పరిధిలోని 13గ్రామ పంచాయతీలలో నిర్వహించిన గ్రామ సభలలో మొత్తం 1375మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపీవో షఫిఉల్లా ఖాన్ తెలిపారు.

మర్పల్లి: బిల్కల్ లో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

■ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

కులకచర్ల, జనవరి 22 : మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసే విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థలపరిశీలనను పరిగి విద్యుత్ శాఖ ఏడీ వెంకటనాయుడు, ఏఈ అహ్మద్ బుధవారం పరిశీలించారు. తిర్మలాపూర్ గేటు దగ్గర విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. కాగా గురువారం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

■ బడిమానేసిన పిల్లలకు కౌన్సెలింగ్..

కులకచర్ల, జనవరి 22 : బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని కులకచర్ల బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు అంజిలయ్య, సీఆర్పీ గాంగ్యానాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కొన్ని నెలలుగా ఇర్ఫాన్ అనే విద్యార్థి రాక పోవ డంతో వారి ఇంటికి వెళ్లి ఎందుకు బడికి రావడం లేదని విద్యార్థిని, వారి తల్లిదండ్రులను అడిగి బడికి పంపించాలని కోరినట్లు తెలిపారు. దీంతో విద్యార్థిని తిరిగి పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలని సూచించారు. దీంతో పాటు ఓఎస్‌సీ సర్వేలో భాగంగా 7వ తరగతి విద్యార్థి ఇర్ఫాన్, 9వ తరగతి విద్యార్థి మహేశ్‌ను పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ మహిపాల్ పాల్గొన్నారు.

■ ఉచిత కంటి వైద్య శిబిరం..



కులకచర్ల, జనవరి 22: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. మొత్తం 35 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 11 మందికి కంటి శుక్లాలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. వీరికి బీపి, షుగర్ పరీక్షలు చేయగా అందులో 8మందికి బీపీ, షుగర్ ఎక్కువగా ఉన్నట్లు గుర్తించి వారికి మందులు పంపిణీ చేశారు. మిగతా 11 మందిని ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రికి పంపించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాజియోద్దీన్, డాక్టర్ మాధురి, ఆప్తాల్మిక్ అధికారి జవహర్‌లాల్, శంకర ఆసుపత్రి వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

■ ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం

కులకచర్ల, జనవరి 22 : చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మొగులయ్య, గౌరవ అధ్యక్షుడిగా కొత్తపల్లి చెన్నయ్య, ఉపాధ్య క్షుడిగా లింగంపల్లి బాల్‌రాజ్, మాసయ్య, ప్రధాన కార్యదర్శిగా మల్కాపూర్ తిరుపతయ్య, సంయుక్తకార్యదర్శిలుగా లింగం, యాదయ్య, కార్యదర్శిగా వీరాపూర్ ఆంజనేయులు ఎన్నిక య్యారు. కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్, చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పరిగి అశోక్, ప్రధాన కార్యదర్శి కుమార్, సలహాదారులు రాములు, చెన్నయ్య, మల్కయ్య, బాలకృష్ణ, శ్రీకాంత్, పెంటయ్య, బన్ని, కృష్ణయ్య, మహేశ్, చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రభు, ఉపాధ్యక్షులు సుందరకాండ, విజయ్, ప్రభాకర్, జంగయ్య, గణేశ్, శ్రీను, యాదయ్య, చందు, ప్రశాంత్, వెంకటేశ్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం ..

కులకచర్ల, జనవరి 22 : పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం తప్పని సరిగా అవసరమని పాఠశాల కమిటీ చైర్మన్ సుధారాములు, ప్రధానోపాధ్యాయులు పాండురంగయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ మాజీ ఎంపీటీసీ పద్మారఘుగౌడ్ కుమారుడు హర్షవర్ధన్‌గౌడ్ జన్మదినం సందర్భంగా బెల్టులు పంపిణీ చేయగా అదే గ్రామానికి చెందిన వాడల బాలచంద్రయ్య విద్యార్థులకు టైలు అందజేశారు. ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన షాబాద్ బాలకిష్టయ్య ఐడీ కార్డులు అంద జేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనురాధ బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాములుగౌడ్, మాజీ ఎంపీటీసీ పద్మరఘుగౌడ్, గ్రామ పెద్దలు, నాయకులు ఆనంద్, భీమయ్య, కిష్టయ్య, నరేశ్, భాగ్యమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రామానందతీర్థకు నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ వాణీదేవి, తదితరులు

స్వామి రామానందతీర్థ నిస్వార్థ దేశభక్తుడు

ఎమ్మెల్సీ సురభి వాణీదేవి

బేగంపేట్ జనవరి 22: స్వామి రామానంద తీర్థ నిస్వార్థ దేశ భక్తుడని రామానంద తీర్థ స్మారక కమిటీ చైర్‌పర్సన్, ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి అన్నారు. బుధ వారం బేగంపేట బ్రాహ్మణవాడిలోని రామా నందతీర్థ కమిటీ ప్రాంగణంలో పూజ్య రామా నందతీర్థ 53వ వర్ధంతి కార్యక్రమం జరి గింది. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు రామానంద తీర్థ పరిశోధన సంస్థ అధ్యక్షుడు పీవీ ప్రభాకర్‌రావు, సోలార్ ఇనిస్టిట్యూట్ డైరె క్టర్ శేఖర్ మారం రాజులు పాల్గొని స్వామిజీ సమాధి వద్ద పుష్పాలతో నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా వాణీదేవి, ప్రభాకర్ రావులు మాట్లాడుతూ.. హైదరాబాద్ సంస్థా నాన్ని భారత యూనియన్‌లో విలీనం చేసేం దుకు స్వామి రామానంద ఎంతో కృషి చేశా రని అన్నారు. ఆర్థిక సమానత్వంలేని రాజ కీయ స్వాతంత్ర్యం అర్థ రహితమని చెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. రజా కార్లను ఎదురించి నిలిచిన విప్లవ వీరుడని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అనం తరం భజనలు గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, సిబ్బంది టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఉపాధి, పునరావాస పథకం

జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి

వికారాబాద్, జనవరి 22 : దివ్యాంగులు ఆర్థిక స్వావలంబన పొంది ఇతరుల వలె సాధారణ జీవనం గడపడానికి వ్యవసా యం , అనుబంధ పరిశ్రమలు సేవా వ్యా పారాలను స్థాపించుకొని జీవనోపాధి పొం దాలని జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు , వయోవృద్ధుల సంక్షేమశాఖ ద్వారా దివ్యాం గులు ఉపాధి , పునరావాస పథకం ప్రవే శపెట్టిందన్నారు. ఈ పథకం కింద బ్యాం కు లింకేజీ లేకుండా నేరుగా రూ.50వేలు సబ్సిడీ తో 2024- 25 ఆర్థిక సంవ త్సరానికి ఈ పథకం కింద మన జిల్లాకు 24 యూనిట్లు ద్వారా 12 లక్షలు సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 23 నుంచి ఫిబ్రవరి 2 వరకు అర్హులైన దివ్యాంగులు www.tg. obmms. cgg. gov.in ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకో వాలని తెలిపారు. ఈ పథకంకు కనీస అర్హత దివ్యాంగత్వం 40% శాతం పైన ఉండాలని, 21 నుండి 55 సంవత్సరాల వయస్సు లోబడి ఉండాలన్నారు. ఆదా యం రూ.1.5 లక్షలకు- గ్రామీణ ప్రాం తాలలో, పట్టణ ప్రాంతాలలో రూ. 2 లక్షలకు మించరాదన్నారు. ఇతర వివరా లకు కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా సంక్షేమ అధికారిని, మహిళ, శిశు, దివ్యాం గుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యా లయంను సంప్రదించాలన్నారు.

హౌసింగ్ డీఈగా ముఖారం పదవీ బాధ్యతలు

పరిగి, జనవరి 22: హౌసింగ్ శాఖ పరిగి డీఈగా ముఖారం పదవీ బాధ్యతలు చేప ట్టారు. కొత్తగా పరిగిలో హౌసింగ్ డీఈ, ఏఈ పోస్టులు మంజూరు చేశారు. హౌసిం గ్ డీఈగా ముఖారం, ఏఈగా సముదాని లు పదవీ బాధ్యతలు చేపట్టారు. పరిగి నియోజకవర్గంలోని అయిదు మండలాల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వారు పర్యవేక్షించనున్నారు.

సోషల్ మీడియాలో పోస్ట్ తెచ్చిన తంటా..

- కాంగ్రెస్ కార్యకర్తల మధ్య గొడవ • పోలీస్ స్టేషన్‌కు చేరిన పంచాయతీ

పెద్దేముల్, జనవరి 22 : పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. కొన్నేళ్ల తరబడి పార్టీ కోసం పని చేస్తున్న నాయకులు కాకుండా నిన్న మొన్న వచ్చిన కొందరు నాయకులకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని, ఈ విషయమై ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో ఓరోజు కార్యకర్తల సమావేశం నిర్వహించుకుని కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు విన్నవించుకుందామని అన్నారు. చంద్రశేఖర్ యాదవ్ వాట్సాప్ గ్రూప్‌లో ఓ పోస్టు చేశారు. పోస్టును చూసిన గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రవీణ్ కుమార్ సోషల్ మీడియాలో అలా పోస్ట్ ఎందుకు పెట్టావని చంద్రశేఖర్ యాదవ్‌ను నిల దీశాడు. నేను ఎవరి పేరును ఉద్దేశిస్తూ పోస్ట్ చేయలేదని నీకెందుకు కోపం వస్తుందంటూ సమాధానం ఇవ్వడంతో ప్రవీణ్ కుమార్ కోపంతో ఊగిపోయాడు. ఇలా ఇరువురి మధ్య గోడవ కాస్తా ఎక్కువై ఇరువురు దుర్భాషలాడుకున్నారు. ఈ విషయమై తనకు న్యాయం చేయాలంటూ చంద్రశేఖర్ యాదవ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ కూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

కులకచర్ల, జనవరి 22 : చౌడాపూర్ మండలంలో వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. చౌడాపూర్ మండల పరిధిలోని మరి కల్ గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శకుస్థాపనలు చేశారు. అనంతరం చౌడాపూర్ మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. రాత్రి 7గంటలకు చౌడా పూర్ మండల కేంద్రంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే రావడంతో లబ్ధి దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్నం 3గంటలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని అధికారులు లబ్ధిదారులను పిలిపించారు. అప్పటి నుండి లబ్ధిదారులు ఎమ్మెల్యే రాక కోసం ఎదరు చూశారు. అనంతరం రాత్రి 7గంటల తరువాత కల్యాణలక్ష్మి చెక్కుల పం పిణీ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్పాటి అశోక్‌కుమార్, కులకచర్ల మార్కెట్ కమిటి చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, బ్లాక్2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగ లయ్య, వైస్ చైర్మన్ నాగరాజు, తహసీల్దార్ ప్రభులు, రాము, రఘు, కృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు

దౌల్తాబాద్, జనవరి 22: 33వ రోడ్డు భద్రతా వారోత్సవాలను ఎస్సై నారా యణ రెడ్డి ఆదేశాల మేరకు దౌల్తాబాద్‌లో బుధ వారం ఎస్ఐ రవిగౌడ్ ఆధ్వర్యంలో ఘనం గా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ నూతన మోటర్ వాహన చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే మద్యం తాగి వాహనాలను నడపవద్దని సూచిం చారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియ మాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ట్రైని ఎస్ఐ అఖిల్‌గౌడ్, హెడ్‌కానిస్టేబుల్ దేవదాస్, శివ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

పరిగి, జనవరి 22: కాలువలో పడి ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన పరిగి పట్టణ శివారులో జరిగింది. వివరాల్లోకి వెళ్తే పరిగికి చెందిన టప్ప భీమయ్య మంగళవారం ఉదయం ఇంటి నుంచి పొలానికి బయలుదేరి వెళ్లాడు. సా యంత్రం తన అత్తగారింటికి చిగురాల్‌పల్లి గ్రామానికి వెళ్లిన భీమయ్య రాత్రి అక్కడి నుంచి ఇంటికి బయలుదేరి ఇంటికి చేరు కోలేదు. బుధవారం ఉదయం వరకు భీమ య్య ఇంటికి చేరుకోకపోగా పరిగి శివా రులోని వేణుగోపాలస్వామి ఆలయం సమీపంలో పడి చనిపోయి ఉండడాన్ని గమనించిన వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

25న తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల మహాసభ

సిటీబ్యూరో, జనవరి 22 (నమస్తే తెలం గాణ): ఈనెల 25న తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల మహాసభ జరుగుతుందని, ఈ సభలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణతో పాటు డైరీని ఆవిష్కరిస్తున్నట్లు రాష్ట్ర అధ్య క్షుడు జీసీ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం మూడుగంటల వరకు లక్డీకా పూల్‌లోని ఫ్యాప్సిభవన్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు కేశవ రావు, ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, బీర్ల ఐలయ్య, విద్యుత్ ప్రధాన తనిఖీ అధికారి సిహెచ్ రామాంజనేయులు, మాస్టర్ ప్లాన్ సిజిఎం చక్రపాణి, తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు కార్యదర్శి కాంతారావు, మాజీ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డ్ కార్యదర్శి నక్క యాదగిరి, తెలంగాణ ఎలక్ట్రికల్ కంపెనీ ప్రతినిధులు, కాంట్రాక్టర్లు పాల్గొం టున్నారని ఆయన పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

LOST

★I, BANDI GURUNATHA BABU, S/o. Srinivasulu, R/o. H.No. 4-49, Nehru Nagar, Jammalamadugu, Kadapa Dist., AP. That I am living in Vill & Mdl. Kadthal, R.R. Dist. & I am having all necessary momentary proof, for My Document is Lost while travelling by Bike from Kadthal to Hyderabad on 15-12-2024. Document No. 12360/2019. If found, please Contact: 9951208646.
NT-327007

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న ట్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పోలీసులతో గ్రామసభలు నిర్వహించడం సరికాదు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

షాబాద్, జనవరి 22: కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను పెట్టి గ్రామసభలు నిర్వహించడం సరికాదని షాబాద్ మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఏండీ చాంద్‌పాషా, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సూద యాదయ్య అన్నారు. బుధవారం రాత్రి షాబాద్ మండలంలోని హైతాబాద్ గ్రామంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన పథకాలన్ని తామే ఇచ్చామని కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రజాపా లన పేరిట గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభలు పోలీసుల పెట్టి నిర్వహించడం ఏంటనీ ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజాపా లన నడవడం లేదని, పోలీసుల పాలన నడుస్తున్నదని మండి పడ్డారు. ప్రభుత్వం పాలన చేయడం చేతగాకనే పోలీసుల ఆధ్వ ర్యంలో గ్రామసభలు చేపడుతున్నారని విమర్శించారు. హైతా బాద్ గ్రామంలో 500 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకుంటే అందులో కేవలం 58 మంది లబ్ధిదారుల పేర్లు మాత్రమే వచ్చాయని, వారికి కూడా పెద్ద పెద్ద ఇండ్లు ఉన్నాయని చెప్పారు. అధికారులు వాటిపై విచారణ చేస్తే వారిలో ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు రాదని చెప్పారు. గ్రామంలో రుణమాఫీ విషయానికి వస్తే 365 మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉంటే కేవలం 60మందికి మాత్రమే రుణ మాఫీ చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని మండి పడ్డారు. రూ.లక్ష లోపు ఉన్న రైతులవి కూడా రుణాలు మాఫీ చేయలే దని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. కాంగ్రెస్ నాయ కులకు మాత్రం రూ.1.80లక్షలు ఉంటే కూడా మాఫీ చేసింద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి ప్రజ లను మోసం చేసిందని మండిపడ్డారు. గ్రామసభలకు వెళ్లి అడి గితే పోలీసులతో మమ్మల్ని అడ్డుకుంటుందని ఆరోపిం చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇలాంటి ఘటనలు ఎన్నడూ కూడా జరగలేదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణ పాఠం చెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయని తెలిపారు. కార్యక్ర మంలో మాజీ సర్పంచ్‌లు దర్శన్, ర్యాకల శేఖర్, బీఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కొండ రాజుగౌడ్, పార్టీ సీనియర్ నాయ కులు గోపాల్, యాదగిరి, శ్రీనివాస్ తదితరులున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలం